- నది గట్టున ఉండి ప్రవాహాన్ని **చూస్తున్నట్టు**
  నీ జీవిత ప్రవాహాన్ని అలా **చూస్తూ** ఉండు.

  వేదాంత ప్రయోజనం **కూడా** అంతవరకే.
  నిన్ను **కొట్టుకు** పోనివ్వకుండా గట్టున పెట్టి
  **సాక్షిగా** ఉండేటట్లు చేస్తుంది.

- యముడు **ఆత్మీయుడిలా** అనిపించినప్పుడు,

  మరణం అనే మాట **మంగళకరంగా** తోచినప్పుడు,

  స్మశానం శైవ **క్షేత్రంలా** కనిపించినప్పుడు,

  నీవు పొందవలసిన దానిని **పొందినట్టే** లెక్క.